# కాలబంధం

- సౌమ్య బాలకృష్ణ

"అమ్మా మొన్ననిచ్చిన పెన్ను ఎక్కడ పెట్టావు?" కేక వేసినట్లే అడిగింది సంజన.

"పనిలో ఉన్నా అక్కడే ఎక్కడో ఉంటుంది. వెతుక్కో " - వంటింట్లోంచి తల్లి జవాబు.




"ఈవిడ అన్నీ ఎక్కడెక్కడో పెట్టేస్తుంటుంది. అడిగితే గుర్తులేదనో పన్లో ఉన్నాననో అనేస్తుంది. ఏమిటో !" గొణుక్కుంటూ హాల్లో ఫ్రిజ్ పక్కన తలుపులేసి ఉన్న అలమారా వైపుకి వెళ్ళింది సంజన. అది తెరిచి, పైన అరలో ఉన్న వస్తువుల్ని తడిమింది. కాళ్ళు ఎత్తి అక్కడున్నవి చూట్టానికి ప్రయత్నిస్తూ, చేతికేదో తగిలింది. దాన్ని ఓ సారి మళ్ళీ తడమగానే అదేమిటో అర్థమైంది. సంజనకి మధ్యలో గుండ్రంగా ఉంది.... ఈ వైపూ, ఆవైపూ గొలుసులా ఉంది. వెంటనే దాన్ని బయటికి తీసింది - చేతిలో పడగానే ఓసారి చూసి ఓ క్షణం నవ్వకుంది. ఓ క్షణం కళ్ళలో నీళ్ళు నిండాయి.

"అమ్మా! చూడు నాకేది దొరికిందో!"

"నువ్వసలు నన్నే పనీ ప్రశాంతంగా చేసుకోనివ్వవు కదా ! రేపో మాపో పెళ్ళికూడా అవబోతోంది - ఇంకా నీపిల్ల చేష్టలు మాత్రం మానవు." అంటూ సంజన వాళ్ళమ్మ సరిత వస్తూ, దూరం నుండే సంజన చేతిలోని వస్తువును చూసింది. ఓక్షణం ఆమెని కూడా జ్ఞాపకాలు చుట్టుముట్టాయి. కానీ, వెంటనే తేరుకుంది.

"ఇన్నాళ్ళూ ఇది ఇక్కడే ఉందా! నాకు అసలు తట్టనేలేదు దీని గురించి. పనిచేస్తుందంటావా అమ్మా?"

ఓసారి దాన్ని తీసుకుని చేత్తో తడిమింది సరిత. అది సంజన తండ్రి వేసుకున్న వాచీ. ఎప్పటిదో, చాలా పాతది. సంజన చిన్నప్పుడు ఆయన పోయారు. అప్పటికే ఎన్నో ఏళ్ళుగా ఆవాచీ వాడారు.

"అది కీ ఇచ్చే వాచీ, కీఇస్తే పనిచేస్తుందేమో. సెకన్ల ముల్లు తిరుగుతూనే ఉందిగదే..... పని చేస్తుందేమో ! " సంజనతో అన్నది సరిత. వెంటనే దాన్ని తన చేతుల్లోకి తీసుకుంది సంజన. ఇంతలోపే నవ్వింది. తన వంక అయోమయంగా చూసిన తల్లితో -

"ఈ వాచీ అంత స్పీడుగా ఏ వాచీ తిరగలేదేమో అమ్మా! చూడు... నేను ఎలా వంచితే అలా తిరుగుతున్నాయి దీని ముల్లులు! ఈ క్షణం తొమ్మిదంటోంది మరుక్షణం మూడంటుంది. ఇంత వేగం నా వల్ల కాదు బాబోయ్!"

"అది సరే గానీ, ఇక్కడ వేరే వాచీలు కూడా ఉన్నాయిగా" - సంజన మీద కాస్త ఎత్తున్న వాళ్ళమ్మ పై అరలో ఉన్న వస్తువుల్ని చూస్తూ అనింది.

"ఏవీ?" అమ్మ చేతిలోకి వచ్చిన రెండు వాచీల్నీ తీసుకుంది సంజన.

"ఇది నీపదో తరగతి పాసైనప్పుడు తాత కొనిచ్చిన వాచీ అని చెప్పేదానివి కదా....." "అవును చాలా రోజులు వాడాను దాన్నే. నువ్వు పుట్టేవరకూ." "ఇది .... అన్నయ్య వాచీ కదా..... వాడు స్ట్రాప్ చింపేసిన వాచీ.." నవ్వుతు అన్నది సంజన. "సరే ఎలాగో తీసాము కదా.... వెళ్ళి రిపేరు చేయించుకు రారాదూ?" "ఏదీ.... నాన్న వాచీ, నీ చిన్నప్పటి వాచీ కూడానా? అవి మ్యూజియంకి కావాలి అని వాళ్ళు తీసుకుంటే?" నవ్వింది సంజన. సరిత చిరు కోపంతో - "ఎందుకే అలా అంటావు? ఓ సారి ప్రయత్నించొచ్చు కదా...." "ఆవాచ్ షాపు వాడంటే నాకు చిరాకు. నావాచీ గురించి రకరకాల యాతనలు పెట్టాడు. సెల్లేయడానికి వారం రోజులు తిప్పాడు. స్ట్రాప్

మార్చమన్న రోజు నన్ను అదోలా చూసి - ఈ వాచీలకి రావండీ స్ట్రాపులు అనేసి, వెటకారపు నవ్వోటి నవ్వాడు.“ అంది సంజన.

“ సర్లే, నీ బొమ్మ వాచీకి అలాంటివే వస్తాయి కామెంట్లు మరి. చిన్నప్పుడెదో పదేళ్ళప్పుడు ఓ వాచీ కొనిస్తే , దాన్ని ఇంకా వేసుకు తిరుగుతున్నావు మరి!“

“కొన్ని కొన్నింటితో మనకు అనుబంధం ఏర్పడుతుంది మరి! ఇన్నాళ్ళు బట్టి నువ్వే అమ్మవి. కొత్తమ్మ కావాలని అడిగానా? ఇది కూడా అలానే!“

“నీకు ఇలా చెప్తే ఎక్కదే.....“ చేత్లో ఉన్న గరిటె పుచ్చుకుని కూతుర్ని కొడుతున్నట్లు అభినయించింది సరిత. “వద్దు వద్దు వెళతాలే. దీనికంటే అదే నయం“ - అంటూ వాచీని తీసుకుంది సంజన.

----------------------

వాచీ షాపులోకి అడుగుపెడుతూ ఓసారి ఆ షాపువాడి ఎదుగుదలని తలుచుకుంది సంజన. పదేళ్ళ క్రితం తను మొదటి సారి ఈ షాపుకొచ్చినప్పుడు అదో చిన్న కొట్టు. వాచీరిపేర్లు, అప్పుడప్పుడూ ఆడియో కేసెట్లు అమ్మడం. అంతే. ఏళ్ళు గడిచే కొద్దీ సీడిలు పెట్టాడు. తర్వాత కొద్దికొద్దిగా బ్యాటరీలూ, హెడ్ఫోన్లు అమ్మడం మొదలైంది. సెల్ఫోన్ల ప్రభంజనం వీడికి బాగా అచ్చొచ్చినట్లు ఉంది. పక్క షాపుని కూడా కలిపేసి సెల్ఫోన్లు, దాని తలూకు వస్తువుల వ్యాపారం మొదలు పెట్టాడు. క్రమంగా కేసెట్లూ, సీడీలూ పోయాయి. వాచీలు, సెల్ఫోన్ల స్వర్గమైపోయింది షాపు. ఇదే తలుచు కుంటూ ఉన్న సంజన, షాపులో ఉన్న కుర్రాడు “ఏం కావాలండీ?“ అన్నాక తేరుకుంది. తన చేతిలో ఉన్న మూడు వాచీలను చూపించింది. ఇంతలో సంజనను చూసిన ఓనరు వచ్చాడు ఆవైపు - “బాగున్నారా అమ్మా?“ అంటూ.

ఏమిటీ ఇలా వచ్చారు“ అన్నాడు? జవాబుగా సంజన అన్న, అమ్మ, నాన్నల వాచీలను చూపించింది. ఆయనోసారి వాటిని పరికించి చూసి- “దీనిస్ట్రాపు మార్చాలి. ఈ చిన్న దానికీ, పెద్ద దానికి ఏమిటీ సమస్య?“ -అడిగాడు. “తెలీదండీ. అవి రెండూ పాత వాచీలు. కీ ఇస్తే పనిచేసే రకంవి. ఓసారి చూడండి.“ అంది. “సరే మీకేమన్నా పనుంటె చూసుకుని రండి. ఈ వాచీల సంగతి చూసేలోపు కాస్త సమయం పడుతుంది కదా?“ అన్నాడు షాపు ఓనరు.

అలాగే నని చెప్పి వెనక్కి తిరిగింది సంజన. పక్కనున్న సూపర్ మార్కెట్కి వెళ్ళి వాళ్ళమ్మ తెమ్మన్నవి తెద్దామని.

---------------------

కాసేపాగి మళ్ళీ షాపులో అడుగు పెట్టింది సంజన. కిటకిటలాడుతోంది షాపు కస్టమర్లతో. ఒకప్పుడు - ఓనరొక్కడే. అతనే అన్నీ. కస్టమర్లు - ఒకళ్ళూ ఇద్దరూ అప్పుడప్పుడూ వచ్చి పోతూ ఉండేవారు. ఇప్పుడు చూస్తే, షాపులో పని చేసే వాళ్ళే ఐదారు మంది ఉన్నారు.

ఇలా పదేళ్ళుగా ఒకే షాపుకి బంకలా కరుచుకు కూర్చోకపోతే, వేరే షాపుకెళ్ళి రిపేరు చేసుకోవచ్చు కదా! అనుకుంది ఓ నిముషం. ఇదివరలో మాట్లాడకుండా తన వాచీకి స్ట్రాపు వేసిన షాపువాడిని తలుచుకుంటూ. కానీ...“ అమ్మనీ అంబికానీ మరువలేము“ అన్న ప్రకటన లాగా.... కొన్ని కొన్ని అనుబంధాలు వదల్లేము అనుకుంటూ లోపలికి అడుగుపెట్టింది సంజన.

ఓనరు కుర్చీ వద్దకి వచ్చి ఏమీ మాట్లాడకుండా నిలబడింది. అతను తలెత్తి చూసి, అటు వైపు వెళ్ళండి. అన్నట్లు సైగ చేసాడు. ఆవైపు చూసింది. ఒక గాజు కిటికీ అవతల ఇద్దరు ముగ్గురు వాచీల ప్రపంచంలో తామూ మిణుగురు పురుగులైనట్లు వాటి వెనుక భాగంలోకి తలకాయ పెట్టేయడానికి ప్రయత్నిస్తూ ఉన్నారు. మాట్లాడకుండా అక్కడ నిలబడి వాళ్ళని చూస్తూ గడిపింది ఓ నిముషం. ఇంతలో ఒకతను తలెత్తి చూసాడు. “వాడే! ఆరోజు వెటకారపు నవ్వు నవ్విన వెధవే!“ అనుకుంది సంజన. అతను ఈమెని చూడగానే బయటకి వచ్చి ఏమిటన్నట్లు చూసాడు. సంజన ముక్తసరిగా - “మూడు వాచీలు ఇచ్చివెళ్ళాను ఇందాక రిపేరుకి.“ అంది. అతను ఏదో గుర్తుకొచ్చినవాడిలా లోపలికెళ్ళి మూడూ చేతిలో పెట్టుకుని తెచ్చాడు. అన్నయ్య వాచీని చేతిలోకి తీసుకుని - “దీనికి స్ట్రాప్ మార్చాను. సెల్ కూడా వేసాను. చాలా రోజులుగా వాడినట్లు లేదు మీరు.“

“అవునండీ. చాలా రోజులుగా వాడలేదు.“ - కొన్న ప్రతి వాచీనీ టిష్యూ పేపర్లా వాడి పడేసే అన్నని తలుచుకుంటూ. అతనే మళ్ళీ సంజన అమ్మ పాత వాచీని చూస్తూ “ఇక ఈ రెండు వాచీల్లో - ఈ చిన్నది పనిచేస్తోందండీ. దానితో సమస్యేమీ లేదు.....“ అన్నాడు.

“మరి పెద్దదీ???“

"ఇది.... ఇప్పుడు.... మీ ఇంట్లో ఎవరు వాడుతున్నారండీ?"

"ఎవరూ లేదండీ. మీరు బాగుచేస్తే వాడిస్తాం మనుష్యుల చేత."

"అంటే, నాఉద్దేశ్యం, వాడేవారు ఎలా ఉంటారో తెలుసుకుందామని."

" అంటే.... నా ఉద్దేశ్యం... ఇంకా ఎవరూ వాడటం లేదు. మీరు బాగుచేస్తే, వాడే వాళ్ళకి ఇస్తాం కదా. అప్పుడు చెబుదామని."

"ఎందుకండీ అంత కోపం తెచ్చుకుంటారు? "

"మీరు అడిగే ప్రశ్న అలా ఉంది మరి."

"సరేనండీ. ఎందుకు అడిగాను అంటే, ఈ వాచీ మరీ పాతకాలం నాటిదిలా అనిపిస్తోంది. నేనైతే ఎప్పుడూ ఇలాంటి వాచీని చూడలేదు నాసర్వీసులో."

"దాని వయసంత లేదు నీసర్వీసు." అని మనసులో అనుకుని పైకి మాత్రం మామూలుగా చూసింది అతని వైపు. "ఏమీ చేయలేరా ఈ విషయంలో?" మళ్ళీ అడిగింది.

"నాకు మరి తెలీదండీ ఈ వాచీ గురించి..."

"మీ ఎరుకలో ఎవరూలేరా అయితే ఈ వాచీ రిపేరు చేయగల వాళ్ళు?"

"పాత షాపులేవన్నా కనిపిస్తే అడగండి. లక్ష్మీకాపూల్ వంటి ప్రాంతాల్లో చూడండి వీలైతే." అన్నాడతను.

"సరే లెండి... ఏం చేస్తాం... ఇటివ్వండి." - మూడు చేతి గడియారాలూ తీసుకుని కౌంటర్ లో డబ్బులిచ్చేసి బయటకి వచ్చింది సంజన. ఇంటి వైపుకి నడుస్తూ ఉండగా ఏమరుపాటులో చేయి కాస్త గోడకి కొట్టుకుంది. ఆ కొట్టుకోవడం సరిగ్గా వాచీ ఉన్న చోటే జరగడంతో దాని అద్దం ముక్కలైంది. లోపల సంజన హృదయం కూడానూ. ఏదో జరిగి కాలం ఓ రెండు క్షణాలు వెనక్కి పోకూడదా, ఈ వాచీ మళ్ళీ జన్మించకూడదా అనిపించింది సంజనకి. వాస్తవానికి ఉండే పరిధులు అర్థమై, విరిగిన ఆ ముక్కల్ని ఏరుకుంటూ ఇంటిదారి పట్టిందిక.

అలానడుస్తూ ఓ సారి ఆ విరిగిన ముక్కల్ని చూసుకుంటూ ప్రాణంలేనివైనా కొన్ని జీవితంలో ఎంత ప్రాముఖ్యాన్ని సంతరించుకుంటాయో కదా అనుకుంది. "ఒకటా రెండా.. ఎన్నెన్ని జ్ఞా పకాలు దీనితో!" అనుకుంది దాన్ని చూస్తూ. తనకు పదేళ్ళప్పుడు ఆవాచీ కొన్న రోజు గుర్తువచ్చింది. తాను నవ్వినప్పుడు, ఏడ్చినప్పుడు, సంతోషం లోనూ... దుఖంలోనూ... ఎప్పుడైనా, ఎక్కడైనా వీడని స్నేహం ఆవాచీది. "చేతికి ఈ వాచీ ఉండటం నాకు ఎంత సహజమైన విషయమైపోయింది!" అనుకుంది. వాచీ వేసుకోలేని రోజున అన్యమనస్కంగా ఉండటం.... పోయిందనుకున్న వాచీ ఓసారి వారం తరువాత కనిపించినప్పుడు కలిగిన ఆనందం.... అది ట్రైననన్నా పట్టించుకోకుండా ఉత్సాహంగా అరిచిన వైనం - ఒక్కటీ గుర్తొచ్చాయి సంజనకి.

ఇందులో ఏముంది? ఓ సారి తనను తానే ప్రశ్నించుకుంది. ఒక్క మాటలో చెప్పగలిగే జవాబులు ఉంటేగా! కొన్నింటికి ఉండవు. ఎందుకంటే - అదంతే!

ఒక వాచీ తన ఆత్మకథ చెప్పుకుంటే చాలదూ దాన్ని తొడుక్కున్న మనిషి గురించి తెలుసుకోడానికి?"

"సర్లేవోయ్!అందరూ నీలా దాన్ని కవచకుండలాల్లా వేసుకు తిరుగుతారా ఏం?" సంజన లోపలి మనిషి వెటకారం.

"ప్రాణం లేని ఈ వాచీ నాకు ఆరో ప్రాణం అంటే ఎన్ని సార్లు ఎంత మంది నవ్వలేదు.... అమ్మతో సహా, నాప్రాణస్నేహితురాలితో సహా..."

"నవ్విపోదురుగాక నీకేటి సిగ్గు?" - మళ్ళీ అంతరాత్మ వెటకారం. లోపలి మనిషి గనుక బయటి మనిషి అయి ఉంటే కానిబల్ అవతారమెత్తి నమిలి మింగేద్దాం అన్నంత కోపం వచ్చింది సంజనకి ఆ మాటలకి. కానీ... ప్రాణం లేకుండా నోరు మాత్రం ఉండేవి కొన్నుంటాయని గుర్తొచ్చి ఇక ఊరుకుంది. ఇంతలోనే తల్లితండ్రుల వాచీల గురించి గుర్తొచ్చింది. "నాకే ఇన్ని జ్ఞా పకాలుంటే వాళ్ళకి ఎన్ని ఉంటాయో కదా!" అనుకుంది. "అమ్మ పదో తరగతి అప్పటి వాచీ.... అమ్మకి ఎన్ని గుర్తులున్నాయో దానితో. చూస్తే ఎంత చరిత్ర చెబుతుందో ఆ వాచీ. అసలు వాచీకి ప్రాణముంటే ఏమయ్యేది?" -నవ్వొచ్చింది సంజనకి ఇలా అనుకోగానే. "నాన్న వాచీ ఎప్పుడు కొన్నదో ఇంతకీ .... నాకైతే అది నాన్న జ్ఞా పకం.... చిన్నప్పుడు నాన్న చేతిని పట్టుకుని నడిచిన రోజుల్లో ఆ వాచీ స్పర్శ తగిలిన గుర్తులన్నీ మనసులో మెదులుతూ ఉంటే అనుకుంది సంజన. నాన్నకైతే మరే జ్ఞా పకమో..... ఎన్నెన్ని జ్ఞా పకాలో..... ఎవరెవరి జ్ఞా పకాలో.... అనుకుంది మళ్ళీ తనే.

*Contd on page ….. 85*

"చూడండి! నేకూర్చోమన్న చోట కూర్చుంటాడు. తనకున్న మనోభావాలన్నీ నేనిచ్చినవే. తనకు స్వంతజీవితం ఉండ వలసిన అవసరం ఏమి ఉందని? నా మాట జవదాటని, నన్ను అంటి పెట్టుకొని పెరిగే సునిశితమైన తీగగా చేసాను. నాచుట్టూ తిరుగుతూ, నన్ను అంటిపెట్టుకొన్న తీగ నా భర్త. అంతకంటే నాకేం కావాలి. త్రిమూర్తు లంతటి వారిని పసిపాపలుగా చేయగల్గింది స్త్రీశక్తి." అని అనుకుంటోంది గాబోలు. కోపంతో కుతకుతలాడి పోతున్నాను. ఈవిడ కూర్చోడానికి చోటు ఇవ్వలేని స్థల భ్రంశుడను. ఆవిడతో పాటు నిలబడి కుదుపుల్లో ప్రయాణం చేసే తోటి సహచరుణ్ణి.

హాయిగా కూర్చున్న లావుపాటి ఆవిడ తనతో వచ్చిన అమ్మాయి, కుర్రాడు మాటలాడుకుంటున్నారు వాళ్ళతో వాళ్ళు. కండ్లముందు వున్న ఆవిడ వాళ్ళకు కన్పించడం లేదు. "మేమెందుకు ఈవిడ గురించి తెలుసుకోవాలి? - ఆవిడకు సీటూ లేకపోవడం మాతప్పు కాదుగా. మేమూ నిలబడ్డాంగదా ఇంతకుముందు. అలాగే ఈవిడ" అనుకుంటున్నారు గాబోలు.

బస్సు కుదుపుతున్నది. నిలబడ్డ ఆవిడ కండ్లపాపలో ఓ తెల్ల పొర కన్పిస్తున్నది. అప్పుడా ఉదయించీ ఉదయించని ఉషోదయాన, పచ్చగడ్డిని కప్పిన పల్చటి మసక మసక తెలుపు మంచుపొగ ఆవిరిమాదిరిది. నిన్నటి రోజున దట్టంగా పెరిగిన చక్కటి, చిక్కటి జీవితం ఆవిడది. ఎన్ని వసంతాలు చూచిందో. పుట్టిన పిల్లల్ని ఎంత ప్రేమగా పెంచిందో. తాను తినక పోయినా అందరి ఆకలి తీర్చిన తల్లి. నిండైన జీవితంలో మునిగి తేలింది. మరి ఈ రోజున తనతో భర్త రాలేదా? తోడు లేని నీడ అయిందేమో! పాపం, మరి పిల్లల సంగతేమిటి? వాళ్ళూ అంతే, వాళ్ళ పెళ్ళాల చేతుల్లో కీలు బొమ్మలు గాబోలు. వక్కర్తే ఎక్కడకు వెళ్తుందో! ఏదో ఒక కోడలు గర్భిణి అయితే, ప్రసవించే రోజులు దగ్గర కొస్తున్నాయని, భార్యకు చాకిరి చేసేందుకు కొడుకు పిల్చాడేమో! అందుకని వెళ్తుందా ఈవిడ. ఇంకా పీక్కు తింటూనే ఉన్నారా పిల్లలు-దయా దాక్షిణ్యాలు లేని రాక్షసులు.

అమ్మా, నువ్వెవరవు? అందర్నీ క్షమించే భూమాతవా? నేను చూడలేను చిన్ని, చిన్ని బస్సు కుదుపులకు పెద్దపెద్ద అలలుగా నువ్వు అటూ ఇటూ ఒరగడం. నువ్వు సముద్రానివా? ఎలా బ్రతుకు తున్నావమ్మా వీళ్ళ మధ్య-చూస్తూ కండ్లు లేని వాళ్ళ మధ్య. చేసేదేమి లేక నా మాదిరిగానే నువ్వునూ నిర్లిప్తంగా చూస్తున్నావా. ఎంత వోపిక నీకు. నిన్ను చూస్తుంటే నీవు గడిపిన, గడుపుతున్న జీవితం నాకు - ఆదర్శప్రాయంగా ఉండాలని నా ఆకాంక్ష. నిన్ను చూచి నమస్కారం పెట్టాలి అందరూ. ఓరిమికి నువ్వు ప్రతి రూపానివి. అయినా నిన్ను ఎవరు లెఖ్ఖ చేస్తారులే! నీ సుఖం అక్కర్లేదు బస్సులో వాళ్ళకు, బస్సు బయట ఉన్నవాళ్ళకు గూడా అక్కర్లేదు.

గుడివాడ దగ్గరకు వస్తున్నట్లున్నది. రైసు మిల్లులు కన్పిస్తున్నాయి. కాలేజి దగ్గరకొచ్చింది ప్రపంచానికి అవసరమైన యువతతో నిండిన కాలేజి. గుడివాడ బస్సు స్టాండులో ఆగింది బస్సు. చెక్కెరకేళీలు అమ్ముతున్నాడు బస్సు కిటికీ అవతల నిలబడి. సపోటాలు తియ్యగా, పానకంలా ఉంటాయట - అంటున్న మాటలు అంత తియ్యగా ఉన్నా,యి. సపోటాలు అలాగే ఉంటాయా? యేమో!

బస్సు దిగాను-బస్సులో ఇమడని నేను. ఎవరో, ఎవరో దిగిపోయారు నామాదిరిగా గుడివాడలో. - లావుపాటి ఆవిడ, తనతో పాటు ఉన్న ఇద్దరు, ఈ పెద్దావిడ దిగలేదు. వీరందరూ ఏ ఊళ్ళో దిగుతారో! నాప్రయాణం అయింది. వాళ్ళది ఇంకా సాగుతున్నది.

********

---

*Contd from page... 78*

**కాలబంధం...**

వాచీ చూసిన ప్రతిసారీ జ్ఞాపకాల వెల్లువే నిజానికి సంజనకి. దాన్ని చూసిన ప్రతిసారీ ప్రేమ పొంగుతుంది.... ఇష్టమైన మనిషి తలపు రాగానే పొంగినట్లు. గుండె చప్పుళ్ళు ఆగడంతోనే మనిషి మరణాన్ని నిర్ణయిస్తారు కానీ..... ఆమనిషి తాలూకు జ్ఞాపకాలూ, ఆమనిషితో ఏర్పరుచుకున్న అనుబంధాలూ - ఇవి ఆగేదెక్కడ? అవి సాగుతూనే ఉంటాయి. వాటిని నిరంతరం గుర్తుచేసేదే ఈ వాచీ... "నీ కదలికలతో నడిస్తే, అది నా జీవిత చిత్రం" - ఓసారి తనే అనుకున్న మాటలు గుర్తు వచ్చాయి. వాచీనోసారి చేత్తో తడిమింది. చిన్నగా నవ్వుకుని నడక కొనసాగించింది.... వాచీ నడకతో పాటు.

(కొత్తపాళీగారికి, విద్యకు కృతజ్ఞతలతో - సౌమ్య)